
# మంత్రివర్గ విస్తరణం





- వారం పది రోజుల్లో కొలిక్కి వచ్చే చాన్స్
- లేదంటే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతే!
- హైకమాండ్ వద్ద తర్జన భర్జన
- సీఎం, పీసీసీ చీఫ్ అభిప్రాయాల సేకరణ
- ప్రస్తుతం నలుగురితో విస్తరించే యోచన
- తెరపైకి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేరు
- వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు చోటు!

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మంత్రివర్గ విస్తరణపై ఆ పార్టీ అధిష్ఠానం వద్ద మరోమారు కదలిక వచ్చింది. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లినప్పుడు పార్టీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) కేసీ వేణగోపాల్‌తో జరిగిన సమావేశంలో టీపీసీసీ కార్యవర్గంతోపాటు మంత్రివర్గ విస్తరణపైనా చర్చించారు. ఈ రెండు అంశాలపై నలుగురి అభిప్రాయాలనూ కేసీ వేణుగోపాల్ తీసుకున్నారు. వారి అభిప్రాయాలు, అధిష్ఠానం సేకరించిన ఇతరత్రా సమాచారం, సామాజిక సమీకరణాలు, ఉమ్మడి జిల్లాల వారీ ప్రాతినిధ్యం తదితరాలను పరిగణనలోకి తీసుకుని కసరత్తు చేస్తున్నట్లు చెబుతున్నారు. అయితే ఈ దఫా విస్తరణలో నలుగురికే చాన్స్ ఉండవచ్చని అంటున్నారు. మరో వారం పది రోజుల్లో ఈ కసరత్తు ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని, రాని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతే విస్తరణ ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా, అధిష్ఠానం వద్ద జరిగిన సమీక్షలో మాదిగ (ఉపకులం) కోటా కింద స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై చర్చించారు. మాల సామాజికవర్గం నుంచి గడ్డం వివేక్ వెంకటస్వామి పేరుపై చర్చ జరిగింది. రెడ్డి సామాజికవర్గంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెలమ సామాజికవర్గం నుంచి ప్రేమ్‌సాగర్‌రావు, ముదిరాజ్ సామాజికవర్గం నుంచి వాకిటి శ్రీహరి, లంబాడా వర్గం నుంచి బాలునాయక్ పేర్లపై ప్రధానంగా అభిప్రాయ సేకరణ జరిగినట్లు తెలుస్తోంది.

లోక్‌సభ ఎన్నికల సమయంలో ముదిరాజ్ సామాజికవర్గ నేతను మంత్రివర్గంలోకి తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి బెర్తు ఖరారైనట్లేనని చెబుతున్నారు. మాదిగ వర్గం నుంచి కడియం శ్రీహరి పేరు పరిశీలనలో ఉన్నా.. ఆయనపై ప్రస్తుతం అనర్హత కత్తి వేలాడుతోంది. ఈ నెల 18న సుప్రీంకోర్టు స్పందనను బట్టి నిర్ణయం ఉంటుందని అంటున్నారు. ఇక వివేక్ కుటుంబానికి ఇప్పటికే ఒక ఎంపీ, రెండు ఎమ్మెల్యే సీట్లు ఇచ్చి ఉండడం ఆయనకు అవరోధంగా మారింది. పైగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకే చెందిన ప్రేమ్‌సాగర్‌రావు.. వివేక్‌కు గట్టి పోటీ ఇస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మద్దతుతో ఆయన తన వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక నిజామాబాద్ జిల్లా నుంచి మాజీ మంత్రి పి.సుదర్శన్‌రెడ్డి పేరును సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదిస్తున్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బాలునాయక్‌ల పేర్లపై నిర్ణయం తీసుకునే విషయంలో అధిష్ఠానం ఎటూ తేల్చుకోలేకపోతోంది. ఎస్టీ లంబాడా నుంచి ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని అధిష్ఠానం భావిస్తోంది. ఆ వర్గంలో సీనియర్‌గా బాలునాయకే కనిపిస్తున్నారు. అయితే అధికారంలోకి వస్తే మంత్రివర్గంలోకి తీసుకుంటామనే హామీ మేరకే రాజగోపాల్‌రెడ్డి పార్టీలో తిరిగి చేరారని, ఆ హామీని నెరవేర్చాలంటూ ఆయన పట్టుబడుతున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఆయన సోదరుడు వెంకట్‌రెడ్డి మంత్రివర్గంలో ఉండడం, జిల్లాకు చెందిన బాలునాయక్ రేసులో ఉండడంతో వారిద్దరిపై అధిష్ఠానం తర్జనభర్జన పడుతోంది. కాగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి టి.రామ్మోహన్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి మంత్రివర్గంలో చోటుకోసం ప్రయత్నాలు చేసుకుంటున్నారు. హామీలు, సామాజిక సమీకరణలు, రేవంత్, భట్టి, మహేశ్‌గౌడ్, ఉత్తమ్‌ల అభిప్రాయాలతో ముడిపడి ఉన్నందున.. జటిలంగా ఉన్నవాటిని పెండింగ్‌లో పెట్టి, ఈ దఫా విస్తరణలో నలుగురినే తీసుకునే అవకాశం ఉందని పార్టీవర్గాలు చెబుతున్నాయి. టీపీసీసీకి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు, సీనియర్ అధికార ప్రతినిధులను అధిష్ఠానం వారంలోపే ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఒక్కో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి మూడు పేర్ల చొప్పున అధిష్ఠానానికి రేవంత్, భట్టి, మహేశ్‌గౌడ్, ఉత్తమ్ ఇచ్చినట్లు తెలిసింది. రెడ్డి, ఎస్సీ మాదిగ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ వర్గాల నుంచి వర్కింగ్ ప్రెసిడెంట్లను తీసుకోవాలన్న నిర్ణయానికి వచ్చారు. రెడ్డి సామాజికవర్గం నుంచి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిల పేర్లు పరిశీలనకు ఇచ్చారు. ఎస్సీ మాదిగ నుంచి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. లంబాడా వర్గం నుంచి ఎంపీ బలరాం నాయక్, టీపీసీసీ ఎస్టీ సెల్ చైర్మన్ బెల్లయ్యనాయక్‌ల పేర్లు పరిశీలిస్తున్నారు. ముస్లిం మైనారిటీల నుంచి ప్రస్తుత కార్యనిర్వాహక అధ్యక్షుడు అజరుద్దీన్, నాంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ఫిరోజ్‌ఖాన్, పార్టీ నేత ఫహీం ఖురేషీల పేర్లు పరిశీలనలో ఉన్నాయి.

ఈసారి అధికార ప్రతినిధులను పరిమిత సంఖ్యలో తీసుకోవాలన్న ఆలోచనలో ఉన్న అధిష్ఠానం.. కార్యనిర్వాహక అధ్యక్షులతోపాటుగా వారి నియామకాన్నీ జరపనుంది. టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల నియామకం విషయంలోనూ పార్టీ నాయకత్వం తర్జన భర్జన పడుతోంది. ప్రతి జిల్లాకూ ప్రాతినిధ్యం దక్కేలా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల కూర్పు జరుగుతోంది. ఈ క్రమంలో పార్టీలోకి కొత్తగా వచ్చినవారు, పదేళ్లుగా పార్టీనే అంటిపెట్టుకున్నవారి మధ్య వివాదం నడుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ రాకపోవడంతో పార్టీపై విమర్శలు చేసి.. బీఆర్ఎస్ పార్టీలో చేరిన అనేక మంది నాయకులు ఆ తర్వాత తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తమ పూర్వ పదవులు తిరిగి దక్కించుకునేందుకు వారు ప్రయత్నాలు చేస్తుండగా.. పార్టీలోనే ఉండి ఆయా పదవులు ఆశిస్తున్నవారు అభ్యంతరాలు చెబుతున్నారు.


# నవభూమి హైదరాబాద్

12 ఫిబ్రవరి,2025 బుధవారం | పేజీలు:6

www.epaper.navabhoomi.in


## అడిగేది ఎవర్రా...?
# అంతా మా ఇష్టం...!

- మాజీ బడా నాయకుడి కనుసన్నలలో అక్రమ నిర్మాణం
- మున్సిపల్ అధికారులు పేరుకు మాత్రమే.!
- కాసుల "గుమ్మ" రిస్తే కునుకు నిద్ర తీస్తారా
- కమర్షియల్ షెట్టర్లతో అక్రమ నిర్మాణాలు
- ఒకసారి కూలగొట్టినా
- డోంట్ కేర్ అంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- ఏం...కుతున్నారు!?
- బండ బూతు పురాణంతో ఎగసిపడుతున్న స్థానికుల అగ్రహజ్వాలలు
- నాగారం నుంచి రాంపల్లి వెళ్ళే సత్యనారాయణ కాలనీ మెయిన్ రోడ్డు పక్కన పర్మిషన్ లేని నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు వచ్చిన పట్టించుకోరా...?




**నాగారం,ఫిబ్రవరి11,(నవభూమి న్యూస్):** అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.. నిబంధనలు అతిక్రమించి అక్రమ భవనాలు నిర్మిస్తే కూల్చేస్తాం... నోటీసులతో సరిపెడతాం ... మునిసిపల్ అధికారుల మాటలు పైపై బెదిరింపులు...!?

అక్రమ నిర్మాణాలకు వంతపాడడంలో అసలు కథ ఏమిటో తెలియదు? నిత్యం చెప్పేది మాటల వరకే కానీ ఆ మాటలకు, చేతలకు పొంతన ఉండదు? కాసుల గుమ్మరిస్తే చాలు.. అక్రమమైన సక్రమం అయిపోతాయి. అదంతే.. రూల్స్ అలానే మారుతాయి.. అదీ నాగారంలోని మాజీ నాయకుడి పలుకుబడి.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నాగారం మున్సిపాలిటీలో అందినకాడికి దండుకుంటూ జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. మున్సిపల్ శాఖ సీఎం వద్దనే ఉన్నప్పటికీ నాగారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు లెక్క చేయకపోవడం గమనార్హం. ముఖ్యమంత్రి మాటలు నాగారం మున్సిపల్ అధికారులకు వర్తించదట. ముఖ్యంగా సిడిఎంఏ కమిషనర్ టౌన్ ప్లానింగ్ విభాగం పై దృష్టి సారించకపోవడంతో చోషనీయం. ఇదే అదనుగా నాగారం టౌన్ ప్లానింగ్ అధికారులు ఆడిందే ఆట.. పాడిందే పాట.. అన్నచందంగా తయారయింది. కింది స్థాయిలో ఏం జరుగుతుందో ? అనేది సిడిఎంఏ కమిషనర్ కు తెలియదా.. ? ఇక నాగారం టౌన్ ప్లానింగ్ అధికారులపై కూడా అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాంతో అవినీతికి అలవాటు పడ్డ టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణదారుల నుంచి లక్షల్లో వసూలు చేస్తూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. నాగారం మున్సిపాలిటీ పరిధి నాగారం నుంచి రాంపల్లి కి వెళ్ళే




మెయిన్ రోడ్డు పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా ఒక స్థానిక మాజీ బడా నాయకుడి అండదండలతో ఏకంగా అంతస్తుల కమర్షియల్ నిర్మాణం పనులు చక చక సాగుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలపై పలుమార్లు కమిషనర్ కు, టౌన్ ప్లానింగ్ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన చూడి చూడనట్లు వ్యవహరించడం, పైగా అది ఒక మాజీ బడా రాజకీయ నాయకుడి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం. ఐనా దీన్ని పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావుతీస్తున్నది. ఏదేమైనా సిడిఎంఏ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి అవినీతి, అక్రమాలను ప్రోత్సహిస్తున్న నాగారం మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇదే విషయంపై నాగారం మున్సిపల్ కమిషనర్ ను వివరణ కోరితే.. సరే, అలాగే అంటూ చర్యలు తీసుకుంటాం అంటూ నామ మాత్రం వివరణతో సరిపెట్టుకోవడం దేనికి సంకేతం అంటూ స్థానిక ప్రజలు నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## శాసనసభ భవనంలోని కమిటీ హాల్‌లో ప్రభుత్వ ఖాతాల సంఘం పిఏసి సమావేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, నవభూమి ప్రతినిధి-** శాసనసభ భవనంలోని కమిటీ హాల్ లో ప్రభుత్వ ఖాతాల సంఘం పిఎసిసమావేశం. వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖపై సమీక్ష. పిఎసిచైర్మన్ శ్రీ అరికెపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి హాజరైన కమిటీ సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, అహ్మద్ బిన్ అబ్దుల్ బలాల,టి భాను ప్రసాద్ రావు, యల్ రమణ, సత్యవతి రాథోడ్ శాసన మండలి కార్యదర్శి డా. వి. నరసింహాచార్యులు, ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శ్రీమతి పి. మాధవి , సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ రాకేశ్ సి సజ్జన్ . హాజరైన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సెక్రటరీ క్రిస్టినా జడ్ చోంగ్తు, కమీషనర్ మెడికల్ హెల్త్ ఆర్. వి. కర్ణన్, తదితర ఉన్నతాధికారులు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, నూతన ఆసుపత్రుల నిర్మాణం, ఆసుపత్రులలో మౌళిక వసతులు, నూతన మెడికల్ కాలేజీల నిర్మాణం, ఔషధాల పంపిణీ, డాక్టర్లు, సిబ్బంది సమస్యలు, పిజి సీట్ల వివరాలు, మెడికల్ హెల్త్ పై సుమారు మూడు గంటలకు పైగా కులంకుషంగా, సుదీర్ఘంగా చర్చించిన పిఎసి కమిటీ. ప్రజా ఆరోగ్యానికి సంబంధించి వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అత్యంత ప్రాముఖ్యత కలిగినది. ఈ శాఖ ద్వారా మరింత సమర్ధవంతంగా గ్రామీణ ప్రాంతాలలో వైద్య సదుపాయాల మెరుగుకు సూచనలు చేసిన పి ఎసి సభ్యులు. వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖకు సంబంధించి 2014-15 నుండి 2021-22 వరకు ఉన్న పెండింగ్ ఆడిట్ పేరాలపై సమీక్ష నిర్వహించిన పిఎసి కమిటి. తగినంత సమాచారం లేదని అసంతృప్తి వ్యక్తం చేసిన పిఎసి సభ్యులు మరింత సమగ్రంగా సమాచారాన్ని సిద్దం చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచన. వచ్చే సమావేశానికి పూర్తి సమాచారాన్ని అందిస్తామని తెలిపిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు

## కేపీహెచ్‌బీ సీఐకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత పిడికిటి గోపాల్ చౌదరి



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 11, (నవభూమి ప్రతినిధి) :** ఇటీవల కెపిహెచ్ బీ సిఐ గా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ రెడ్డి ని మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిడికిటి గోపాల్ చౌదరి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం సీఐ కి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు

## లెమన్ రిడ్జ్ హెూటల్ ప్రారంభం

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 11, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజక వర్గం కేపీహెచ్ బీ డివిజన్ 6వ ఫేజ్ లో లెమన్ రిడ్జ్ హెూటల్ ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, సీనియర్ నాయకులు గొట్టేముక్కల వెంకటేశ్వర రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల ముందు కూకట్‌పల్లి ఎమ్మెల్యే 90 శాతం పనులు పూర్తయ్యాయి అని చెప్పడం అబద్ధం

- కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపణ
- ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత ఒక మాట చెప్పటం హాస్యాస్పదంగా ఉంది
- కూకట్‌పల్లి ఎమ్మెల్యే కు మతి భ్రమించిందని కాంగ్రెస్ నాయకుల విమర్శ
- కాంగ్రెస్ పార్టీ మీద బురద జల్లడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు




**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 11, (నవభూమి ప్రతినిధి) :** గత ఎన్నికల ముందు 90 శాతం పనులు పూర్తి అయినాయని చెప్పుకొచ్చిన ఎమ్మెల్యే, ఇప్పుడు మాట మార్చి 60 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు అన్నారు. మంగళవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, కూకట్ పల్లి మున్సిపల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ ఎం.లక్ష్మయ్య, ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, గజానంద్ శేఖర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలో లేనప్పుడు మరో మాట మాట్లాడడం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అలవాటుగా మారిందని అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మతి భ్రమించిందని తీవ్రంగా విమర్శించారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉండి, ఎన్నికల చివరి దశలో తన నియోజకవర్గంలో దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయని అనేక సందర్భాల్లో, పలు విలేకరుల సమావేశంలో, అనేక బహిరంగ సభల్లో మాట్లాడడం జరిగిందని గుర్తు చేశారు. మరి ఈనాడు 60 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని తగ్గించి చెప్పడంలో ఎమ్మెల్యే ఆంతర్యం ఏమిటో నియోజకవర్గ ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ మీద బురద జల్లడమే తన లక్ష్యంగా పెట్టుకున్నాడని తీవ్రంగా విమర్శించారు

## మలేషియా టౌన్షిప్ వాసుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటా

- కూకట్ పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్






**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 11, (నవభూమి ప్రతినిధి) :** మలేషియా టౌన్షిప్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని కూకట్ పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. మంగళవారం కేపీహెచ్ బీ కాలనీ లోని మల్లేషియా టౌన్షిప్ ను స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం టౌన్షిప్ తో పాటు పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో వాకింగ్ కు అనుమతించడం లేదని, ఒకవేళ తప్పనిసరిగా వెళ్లాలనుకుంటే అందుకు గంటల లెక్కన ఫీజు వసూలు చేస్తున్నారని స్థానికులు బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. పార్కు ప్రభుత్వ స్థలమైనా నిర్వహణ ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడంతో ఈ పరిస్థితి నెలకొందని ఆరోపించారు. దీంతో పాటు టౌన్షిప్ పరిసరాలన్నీ అపరిశుభ్రత తాండవిస్తోందని క్లీనింగ్ సరిగా లేదని వీధి దీపాలు లేకపోవడంతో దొంగతనాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేశారు .దీనిపై స్పందించిన రమేష్ వెంటనే జోనల్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ లతో మాట్లాడారు. పార్క్ నిర్వహణ తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు సమస్య పరిష్కారం కోసం బుధవారం మధ్యాహ్నం 1 గంటలకు టౌన్షిప్ వాసులతో కలిసి జోనల్ కమిషనర్ ను మూసాపేట మున్సిపల్ కార్యాలయంలో కలవనున్నట్లు తెలిపారు. పారిశుధ్యం వీధి దీపాల ఏర్పాటు ఫుట్ పాత్ లు నిర్మాణం, గ్రీనరీ వంటి అంశాలపై ఆ శాఖల అధికారులతో మాట్లాడి వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, శివ చౌదరి, టౌన్షిప్ అసోసియేషన్ ప్రతినిధులు సాయి చౌదరి, రవివర్మ, కాకర్ల సురేష్, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపేట్‌లో ఔటర్ రింగు రోడ్డు నుంచి బాచ్ పల్లి వరకు రోడ్డు

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 11:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నుండి బాచుపల్లి వరకు వెళ్లే రోడ్డు ను హెచ్ఎండిఏ వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సమన్వయం లోపంతో నిధులు లేక రోడ్డు ను పూర్తిచేయందున స్థానిక ప్రజలు ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఈరోజు రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. రోడ్డు



సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు

# అరుదైన శస్త్ర చికిత్సతో రోగిప్రాణాన్ని కాపాడిన నిలోఫర్ వైద్యులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, నవభూమి ప్రతినిధి-** అరుదైన శస్త్ర చికిత్సతో రోగిప్రాణాన్ని కాపాడిన నిలోఫర్ వైద్యులు పేషంట్ పేరు వి కవిత భర్త గోవిందా చారి వయసు 35 సంవత్సరాలు వికారాబాద్ నివాసి ఫిబ్రవరి 1వ తేదీన రక్తస్రావంతో ఓమ్ని హాస్పిటల్ నుండి నీలోఫర్ హాస్పిటల్ కి పంపబడ్డారు తను 27 వారాల గర్భవతి ఇన్ బ్రాకెట్స్ జి ఫోర్ మరియు ప్లాసెంటా పర్క్రిటా విత్ బ్లాడర్ ఇన్వెన్షన్ అనే అరుదైన ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నారని నీలోఫర్ వైద్యులు గుర్తించి రోగికి ఫిబ్రవరి 10వ తేదీన ఎలక్షన్ ఎలెక్టివ్ హిస్టరీ సిజేరియన్ ఆపరేషన్ హిస్టరీ విత్ బ్లాడర్ రిపేర్ మూత్రాషం మీద ఉన్న అద్దె చీలికలను యూరాలజిస్ట్ సరి చేశారు ఈ క్రమంలో తనకి 30 ప్యాకెట్ల రక్తపదార్థాలను అందించారు బిసి నైన్ ఆర్ డి పి సిక్స్ ఎఫ్ బి ఫైవ్ తను ఒకటి పాయింట్ ఒకటి కిలో బరువు ఉన్న మగ శిశువుకు జన్మనిచ్చింది శిశువును ఎసెన్సీయూ విభాగంలో చేర్చి చికిత్స అందిస్తున్నారు తల్లి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని నిలోఫర్ వైద్యులు తెలిపారు ఈ అరుదైన శాస్త్ర చికిత్సలో నీలోఫర్ గైనకాలజిస్టు యూరాలజిస్టులో పాల్గొని విజయవంతంగా శాస్త్ర చికిత్సను పూర్తి చేశారని నీలోఫర్ ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ రవికుమార్ తెలిపారు

# రేణుక ఎల్లమ్మ జాతరలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 11:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లిలోని శివాజీ సేనా యూత్ వారు ఏర్పాటు చేసిన ఎల్లమ్మ తల్లి ఫలారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న దుండిగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించాలని అసోసియేషన్ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్, వార్డు ప్రెసిడెంట్ భాస్కర్, సీనియర్ నాయకులు వేణు గౌడ్, పోతారం మల్లేష్, శ్రీకాంత్ యాదవ్, రమేష్, అసోసియేషన్ సభ్యులు శ్రీధర్, రాజు, గణేష్, మహేష్, మల్లికార్జున, వేణు, నాగరాజు, స్థానిక నాయకులు, యువకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఇసుక లభ్యతపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతి కుమారి సమీక్ష

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో ఇసుక లభ్ధిని సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం తెలంగాణ సచివాలయంలో మైనింగ్ (ఇసుక) అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లతో సి.ఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సరిపడ ఇసుక అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆమె కలెక్టర్ల ను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఇసుక రీచ్‌లు, స్టాక్‌యార్డులను భౌతికంగా తనిఖీ చేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. తనిఖీలు నిర్వహించే బృందాలలో ఆర్డిఓ, డి.ఎస్.పి స్థాయి అధికారి ఉండాలన్నారు. అధికారులు స్టాక్‌యార్డులు, ఇసుక రీచ్‌ల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్‌లతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా తనిఖీ చేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రధాన ఇసుక మార్కెట్లకు వెళ్లే రహదారులను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. పోలీసు, రవాణా శాఖ అధికారులతో రోడ్డు పెట్రోలింగ్ లు నిర్వహించాలని, తనిఖీల కోసం సంబంధిత శాఖలతో జాయింట్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. రీచ్‌లు, స్టాక్‌యార్డుల నుండి అనధికారికంగా ఇసుకను తరలించకుండా 24 గంటలు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ఏమాత్రం అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి జితేందర్, ఇంటెలిజెన్స్ డిజి బి.శివధర్ రెడ్డి, ఎడిజిపి (లా ఆర్డర్) మహేష్ భగవత్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, డిఎంజిశశాంక, టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్ పాల్గొన్నారు

# ముగిసిన 54వ సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్

- బహుమతులు ప్రదానం చేసిన ఐటి ప్రిన్సిపల్ కమిషనర్ బికె రావు





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 11:** సెంట్రల్ రెవెన్యూ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ బోర్డ్ నిర్వహించిన "54వ సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్ 2024-25" ముగిశాయి. గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ఈ స్పోర్ట్స్ మీట్ లో రన్నింగ్, స్విమ్మింగ్, జావెలిన్ త్రో, షాట్‌పుట్, ఇతర విభాగాల్లో పోటీలు జరిగాయి. ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆదాయపు పన్ను ప్రిన్సిపల్ కమిషనర్ బికె రావు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు, అతిథులను సత్కరించారు. క్రీడాకారుల అంకితభావం, కృషిని ప్రశంసిస్తూ క్రమశిక్షణ, జట్టు కృషిని పెంపొందించడంలో క్రీడల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఈ బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమంలో లీ క్వాన్ లా అండ్ అడ్వైజరీ ఎల్‌ఎల్పీ మేనేజింగ్ పార్టనర్, ప్రముఖ న్యాయవాది వివి రావు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు

# అవసరమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

- రెప్పపాటు కూడా అంతరాయం ఏర్పడవద్దు
- 1912 నెంబర్ వినియోగదారులందరికీ చేరాలి
- ఉత్తమ సేవలు అందించే సిబ్బందికి పురస్కారాలు
- విద్యుత్ అధికారుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్, ఫిబ్రవరి 11, నవభూమి ప్రతినిధి-** రానున్న వేసవిలో డిమాండ్ మేరకు విద్యుత్తును అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ అధికారులతో వేసవిలో విద్యుత్ సరఫరా ప్రణాళిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత వేసవిలో వచ్చిన విద్యుత్ డిమాండ్, రానున్న వేసవిలో ఏ మేరకు విద్యుత్తు డిమాండ్ ఉంటుంది.. అందుకు తగిన విధంగా అధికారులు చేసుకున్న ప్రణాళికల వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు. క్షేత్రస్థాయిలో అవసరాల మేరకు అధికారులు కోరిన అన్ని వసతులు కల్పించిన నేపథ్యంలో రానున్న వేసవిలో క్షణం కూడా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా అనేది సున్నితమైన అంశం, నిత్యవసరం కూడా ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతరం అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అన్నారు. వేసవి ప్రణాళికపై అన్ని స్థాయిల్లో అధికారులు వెనువెంటనే సమావేశం నిర్వహించుకుని క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఏ రీతిలో సన్నద్ధంగా ఉన్నారు, వినియోగదారులకు సైతం అవగాహన కల్పించాలి అన్నారు. విద్యుత్ శాఖలో లైన్మెన్ మొదలు విద్యుత్ శాఖ మంత్రి వరకు ఒక కుటుంబంలో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఏ సమస్య వచ్చినా వెంటనే పై అధికారికి ఫోన్ చేయాలని వారు స్పందించని పక్షంలో ఆపై అధికారికి అలా నాకు కూడా ఫోన్ చేయవచ్చని సిబ్బందికి డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. మీకు క్షేత్రస్థాయిలో కావలసిన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం, ఏదైనా అడగవచ్చని అధికారులకు డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఎమర్జెన్సీ వాహనాల ద్వారా కొనసాగుతున్న విద్యుత్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు కోరిన అన్ని అనుమతులు ఇచ్చాం, మార్చి మొదటి తేదీ నాటికి సబ్ స్టేషన్ల నిర్మాణం ఇతర పనులు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాలుగా సబ్ స్టేషన్ లపై పెరుగుతున్న లోడ్ భారం వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు. బాగా పని చేసే వారికి ప్రోత్సాహకంగా అవార్డులు సైతం ఇచ్చే కార్యక్రమాన్ని విద్యుత్ శాఖలో ప్రారంభించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. మొన్నటి భారీ వరదల సమయంలో అర్ధరాత్రి కూడా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు సిబ్బంది తీవ్రంగా శ్రమించారని అటువంటివారిని గుర్తించాలని డిప్యూటీ సీఎం అన్నారు. విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం కోరారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తి ఈ రంగంలో ప్రపంచంలో వస్తున్న మార్పులపై సిబ్బందికి అవగాహన అవసరమని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన డయల్ 1912 కు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. ఇలాంటి సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రతి వినియోగదారునికి తెలిసేలా వారి మొబైల్ నెంబర్ కు 1912 ఎస్ఎంఎస్ చేయాలని, కరెంటు బిల్లు పైన సైతం 1912 సేవల గురించి ప్రచురించాలని ఆదేశించారు. ఈ విభాగాన్ని పటిష్టం చేసేందుకు సిబ్బంది సంఖ్య పెంచడం, సాంకేతికంగా అదనపు హంగులు కల్పించేందుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్టోర్స్ లో అందుబాటులో ఉన్న సామాగ్రి, రాబోయే రోజుల్లో డిమాండ్కు తగిన విధంగా చేసుకుంటున్న ఏర్పాట్లపై వివిధ విభాగాల్లో ఉన్న సీఈలతో ప్రత్యేకంగా డిప్యూటీ సీఎం సమీక్ష చేశారు. గత ఏడాదికి వస్తున్న సమస్యల్లో తేడాలు, ఫిర్యాదులు తగ్గడానికి చేపట్టిన చర్యలను అధికారుల ద్వారా డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, ఇంధన శాఖ ఓఎస్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్లో వైద్య శిబిరం



**టేకులపల్లి ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లిలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్ లో మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ నేతృత్వంలోని వైద్య బృందం మంగళవారం వైద్య శిబిరం నిర్వహించి పిల్లలకు చికిత్స అందించారు. అనంతరం పిల్లలకు క్షయ కుష్టు వ్యాధులపై చర్మవ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఆరోగ్యకరమని అన్నారు. ఆహారం తీసుకునే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత విధిగా చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండు పూటలా శుభ్రంగా నోటిని బ్రష్ చేసుకోవాలని, అలాగే రెండు పూటలా స్నానం చేయాలని, వదులుగా ఉన్న బట్టలు ధరించాలని, తడి బట్టలు ఉపయోగించరాదని, పరిశుభ్రత లోపించడం వల్ల చర్మ సంబంధిత అంటు వ్యాధులు ఒకరి నుంచి ఒకరికి చాలా త్వరగా వ్యాపిస్తాయని తెలిపారు. తద్వారా నిద్రలేమితో చదువుల్లో ఆటల్లో వెనుకబడె అవకాశం ఉంటుంది కాబట్టి చక్కటి పరిశుభ్రమైన అలవాట్లు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. చర్మ సంబంధితమైన వ్యాధులు ఉన్న పిల్లల బట్టలు డెటాల్ లో ఉతికి బాగా ఎండకు ఎండిన తర్వాతనే ఉపయోగించాలని ఒకరు వాడిన బెడ్ షీట్స్ టవల్స్ బట్టలు ఎట్టి పరిస్థితుల్లో మరొకరు వాడరాదని పిల్లలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవీందర్, స్టాఫ్ నర్స్ రేష్మ, వైద్య సిబ్బంది సులోచన, చంద్రకళ, మజహారి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామి జాతరకు రావాలని కాంగ్రెస్ నాయకులు భూపతి రెడ్డికి ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 11:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీలోని బౌరంపేట్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ దాసాంజనేయ స్వామి సహిత మల్లికార్జున స్వామి వారి 3వ వార్షికోత్సవం మరియు జాతరకు ముఖ్య అతిథిగా టిపిసిసిరాష్ట్రప్రధానకార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ని ఆహ్వానించిన దేవస్థాన కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బెంబడి బుచ్చిరెడ్డి ,జంగం శివ పంతులు,అశోక్, వంశీ,బాబీ,రాజు,సూరయ్య,గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## నిందితుడికి జీవిత ఖైదు

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 11:(నవభూమి ప్రతినిధి)** ముఖ్యమైన తీర్పులో, 9 వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి, శ్రీమతి. రంగారెడ్డి జిల్లా ఎల్బీ నగర్లో హరీష సర్దార్ చమకోర్తి అలియాస్ కరణ్ సింగ్, (19). కు జీవితాంతం కఠిన కారాగార శిక్ష మరియు 15,000/- జరిమానా విధించబడింది. జగదిరిగుట్ట పరిధి ఒక కేసుకు సంబంధించిన కరెన్ సింగ్ ను పట్టుకునేందుకు ఎల్లమ్మబండలోని సిక్కు కాలనీలో పోలీసులు వెతుకుతుండగా, వారు కరణ్ సింగ్ను గుర్తించారు. నిందితులు కానిస్టేబుళ్లు రాజునాయక్, విజయ్లపై కత్తితో దాడి చేయడంతో తీవ్ర రక్తస్రావమైంది.గాయపడిన కానిస్టేబుళ్లను వెంటనే ఆస్పత్రికి తరలించి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ సమయంలో, కోర్టు బహుళ సాక్షులను విచారించింది సాక్ష్యాధారాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత, నిందితులను దోషిగా నిర్ధారించింది. కోర్టు నిందితుడికి జీవితాంతం కఠిన కారాగార శిక్ష 15,000/-జరిమానా విధించింది

## భార్యపై అనుమానంతో బండరాయితో మోది హత్య



**కూకట్పల్లి, ఫిబ్రవరి 11, (నవభూమి ప్రతినిధి) :** భార్యపై అనుమానం పెంచుకుని బండరాయితో మోది హత్య చేసిన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...రాజీవ్ గాంధీనగర్ లో నివాసం ఉంటున్న అబ్దుల్ రహిం, నసీమా బేగంలు దంపతులు. అయితే భార్య మరోకరితో వివాహేతర సంబంధం పెట్టుకుందనే అనుమానంతో భర్త అబ్దుల్ రహీం ఇంట్లోనే ఆమెపై బండ రాయితో మోది దారుణంగా హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ప్రజావాణి కార్యక్రమం

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, నవభూమి ప్రతినిధి-** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 2480 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 139, విద్యుత్ శాఖ కు సంబంధించి 110, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 36, ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 01, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 2130 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 64 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు

# చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

■ **ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 11:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని తుర్క చెరువు, శ్రీరామ్ కుంట చెరువులను కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాజీ కార్పొరేటర్లు, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. చెరువుల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని, చెరువుల పరిరక్షణతో సమీప కాలనీవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు పర్యావరణ పరిరక్షణ చెందుతుందన్నారు. గత పదేళ్ల కాలంలో మిషన్ కాకతీయ పథకం కింద నియోజకవర్గ పరిధిలోని అనేక చెరువులను అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువులను అభివృద్ధి పరుస్తామని అన్నారు. అంతకముందు స్థానికంగా గల హనుమాన్ దేవాలయంలో ఆంజనేయ స్వామివారికి, కనకాల మేడలమ్మ దేవాలయంలో అమ్మవారికి ఎమ్మెల్యేప్రత్యేక పూజలునిర్వహించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ, మేనేజర్ జయరాజ్, పవన్, ఏఈ ప్రవీణ్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు జ్యోతి నర్సింహా రెడ్డి, బొర్రాదేవి చందు ముదిరాజ్, పెద్ది రెడ్డి సుజాత, బాలాజీ నాయక్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, చంద్రగిరి జ్యోతి సతీష్, ఉపాధ్యక్షులు అజయ్ చౌదరి, 29వ డివిజన్ అధ్యక్షులు నర్సింహా రాజు, నాయకులు సాంబశివరెడ్డి, సీనియర్ నాయకులు ఎస్.కే.ఖాన్, స్వామి, దశరథ్, జస్వంత్, ముత్యాలు, బిక్షపతి, మేకల మధుసూదన్, సంద్ర వెంకటేష్, ప్రదీప్,అజయ్ చౌదరి, దూసకాంతి వెంకటేష్, విష్ణు, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, మహిళా నాయకులు కృష్ణ మంజరి, లత, బాచుపల్లి డివిజన్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు నవీన్ తదితరులు పాల్గొన్నారు










## కొన్ని కొనే లిఫ్టు ఆసుపత్రిలో కొంటే
# 20 నుంచి 25 లక్షలు ఖర్చు అయితది





**హైదరాబాద్, ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి-** కొన్ని కొనే లిఫ్టు ఆసుపత్రిలో కొంటే 20 నుంచి 25 లక్షలు ఖర్చు అయితది ప్రతి సంవత్సరం అన్యువల్ మెయింటెనెన్స్ రూపా యాలు లక్ష రూపాయలు ఖర్చుయితది ఆ లిఫ్టు కచ్చితంగా ఆ నెల అయిపోయిన వెంటనే రెండో నెలలో కరాబ్ అయితది. బహుశా ఇది ప్రోగ్రాం అని అనుకుంటాను అన్యువల్ మెయింటెనెన్స్ లో వచ్చి పలని వస్తువు పోయింది సర్వీస్ ఛార్జ్ ఎంత పార్ట్ ఖరీదు ఇంత అని బిల్లు ఇస్తారు ఒకవేళ మనము యాన్యువల్ మెయింటెనెన్స్ కాకుండా మనం ప్రైవేట్ వ్యక్తుల ద్వారా రిపేర్ చేయించుకుంటాము అని అంటే ఆ లిఫ్ట్ కి డిజిటల్ లాక్ వేసి పెడతారు వేరే వాళ్ళు ఎవరూ ఓపెన్ చేయకుండా ఉండటానికి ఇది ఏమిటి అని అడిగితే అది మా కంపెనీ పాలసీ అని చెబుతారు ఒక్కసారి లిఫ్ట్ కరాబ్ అయింది అంటే కచ్చితంగా అన్యువల్ మెయింటెనెన్స్ తీసుకోవాలి తర్వాత విసిటింగ్ చార్జెస్ తీసుకుంటారు సర్వీసింగ్ చార్జెస్ తీసుకుంటారు పార్ట్ ఖరీదు కూడా తీసుకుంటారు 20 25 లక్షల రూపాయలు పెట్టి మనం కొనుక్కున్న వస్తువుకి లిఫ్ట్ కి వాళ్లు ఎట్లాగ డిజిటల్ లాక్ వేస్తారు అని మనం అడిగితే వాళ్ళు సమాధానం సరిగా చెప్పారు మేము కొన్న రెండు కొత్త లిఫ్టులు ఎగ్జాక్టీ ఒక్క సంవత్సరం తిరగగానే పాడైపోతాయి యాన్యువల్ మెయింటెనెన్స్ అయిపోయిన నెల నెక్స్ట్ మంత్ లోనే కరాబ్ అయితది థిస్ ఈ పాలసీ కేవలం ఈ లిఫ్ట్ లుక్ మాత్రమే ఉన్నది ఇది ఒక రకంగా చీటింగ్ అని అనుకోవచ్చు మేము ప్రైవేట్ వ్యక్తుల ద్వారా రిపేర్ చేయించుకుంటాం ఎందుకోసమంటే ఇక్కడ చిన్న పిల్లలకి వాళ్ళ తల్లిదండ్రులకి యూస్ చేసి లిఫ్ట్ కాబట్టి ఈ లిఫ్టు లేక ఏదైనా ఇబ్బంది జరిగితే ఎవరు బాధ్యులు ఇట్లా డిజిటల్ లాక్ ఏసి కస్టమర్ ని ఇబ్బంది పెట్టడం అన్నది కరెక్ట్ పద్ధతి కాదు అని నీలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్ చెప్పారు ఉన్నతాధికారులు కూడా ఈ విషయంపై ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు

## ఆదివాసీల అభివృద్ధికి నిధులు కేటాయించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం

**గుండాల ఫిబ్రవరి 11 నవభూమి:** ఆదివాసీ గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమీకృత గిర్జనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ ) లకు నిధులు కేటాయించకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆదివాసీ నాయకులు ధ్వజమెత్తారు. ఆదివాసీ గిరజనులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐటిడిఏ లను పునరుద్ధరణ చేస్తామని ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచి పోతున్నా కేవలం పేపర్ ప్రకటనల ద్వారానే ఆదివాసీ గిరజనులను ఊరించడం సమంజసం కాదని తుడుందెబ్బ పేర్కొంటుంది. తెలంగాణ రాష్ట్రములోని గత బి ఆర్ యస్ పార్టీ ప్రభుత్వం 10 ఏళ్లుగా షెడ్యూల్ ఏరియా చట్టాలను అమలు చేయక పోగా, ఉల్లంఘనకు పాల్పడి ఏజెన్సీ ప్రాంతంలోని విలువైన సహజ వనరులను ఇక్కడి ప్రజల భాగస్వామ్యం లేకుండానే అప్పటి ప్రభుత్వంలో ఉన్నత స్థానంలో ప్రజా ప్రతినిధులుగా కొనసాగిన వారు దోపిడీ చేశారని, అదే కాకుండా ఐటీడీఏ లకు ఎలాంటి నిధులు కేటాయింపు చేయకుండా ఐటీడీఏ కార్యాలయాలను అస్తవ్యస్తం చేసి పూర్తిగా నిర్వీర్యం చేసి ఆదివాసీ గిరిజన ప్రజలను మోసం చేసి ఎలాంటి సంక్షేమ పథకాలు అందించకుండా అభివృద్ధి కి దూరం చేసిందని..

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ 57 ఉపకులాల ఐక్యవేదిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ 57 ఉపకులాల ఐక్యవేదిక చైర్మన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు చింతల రాజలింగం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎస్సీలను ఏబిసిలుగా వర్గీకరించడం అభినందనీయమని అన్నారు మంగళవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేశారని ఆయన కృతజ్ఞతలు తెలిపారు అత్యంత వెనుకబడిన కులాలను గుర్తించి ఏ గ్రూపులో పెట్టిన జస్టిస్ డాక్టర్ సమీర్ అక్తర్ కృతజ్ఞతలు తెలిపారు 3 దశాబ్దాలుగా 6 మంది ముఖ్యమంత్రి మారిన ఏ ముఖ్యమంత్రి చేయని ఎస్సీ వర్గీకరణఆగస్టు 1 తలపెట్టిన సుప్రీంకోర్టు ఎన్ని మంది జడ్జిలతో తీర్మానం రాగానే నిండు సభలో దేశంలోని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి ఆయన మాట నిలబెట్టుకున్నారని ముఖ్యమంత్రిని ఆయన కొనియాడారు ఎస్సీ 59 కులాలకు వర్గీకరణ చేసి న్యాయం చేశారని ఆయన అన్నారు అత్యంత వెనుకబడ్డ కులాలకు రెండు శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఏర్పుల యాదయ్య ఉపాధ్యక్షుడు నిషాని శంకర్ సంపత్ బోర్లపల్లి లక్ష్మమ్మ కల్పన మనీ క్లియర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి దామోదర్ రాజనర్సింహకు వారు కృతజ్ఞతలు చెప్పారు

## నియోజకవర్గం పరిధిలోని గార్డెన్ బస్తీలో సంక్షేమ సంఘం సమావేశం



**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 11:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని గార్డెన్ బస్తీలో, జరిగిన సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్షునిగా గెలుపొందినటువంటి ఉప్పల హరి వేణుగోపాల్,బస్తీ వాసులతో కలిసి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్, మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, బస్తీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతాప్ నూతన అధ్యక్ష, కార్యవర్గానికి శుభాకాంక్షలను తెలియజేశారు, బస్తీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.

## పద్మ శ్రీ ఘంటసాల వెంకటేశ్వర రావు వర్ధంతి

**ఎల్‌బి నగర్ నవభూమి ప్రతినిధి:** మంగళవారం ఉదయం 10 గంటలకు వేగ్నేషా ఫౌండేషన్ వంశీ రామరాజు ఆధ్వర్యంలో పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతి పురస్కరించుకొని వారు పాడినటువంటి మధుర గీతాలు ఘంటసాల అవార్డు గ్రహీత సూధం కేశవులు వెంకటేశం గౌడ్ గజ్జి వెంకటేష్ యాదవ్ కుంట్లూర్ ఘంటసాల దేవాలయం వద్ద చలనచిత్రాలలోని మధురమైన పాటలను ఆలపించినారు వంశీ ఇంటర్నేషనల్ సంస్థ చైర్మెన్ వంశీ రామరాజు కళాకారులకు జ్ఞాపిక తో శాలువాలు కప్పారు ఈ కార్యక్రమం లో బుడిగే వెంకటేశం గౌడ్ వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## నిజాంపేట్ సర్వే నెంబర్ 334లో భారీగా అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు

- కొద్ది సేపు అధికారుల -స్థానికుల మధ్యం హైడ్రామా జరిగింది
- కాంగ్రెస్ నాయకులకు నిజాంపేట్ ప్రభుత్వ భూములు బంగారు బాతు
- బాచ్ పల్లి మండలం రెవెన్యూ అధికారులు పనిచేస్తురా లేదా అనుమానాలు

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 11:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ సర్వే నెంబర్ 334 లోని ప్రభుత్వ భూముల్లో భారీగా వెలిసిన అక్రమ నిర్మాణాలపై పలు ఫిర్యాదుల మేరకు స్పందించిన బాచుపల్లి ఎమ్మార్వో ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది భారీ పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలు కూల్చివేశారు. కాంగ్రెస్ నాయకులు అక్రమ నిర్మాణాల విషయం లో రెవెన్యూ అధికారులు వత్తిడి చేసిన ,భారీగా వెలిసిన నిర్మాణాలను జేసిబితో నేల మట్టం చేశారు. కాంగ్రెస్ నాయకులకు నిజాంపేట్,బాచ్ పల్లి ప్రగతి నగర్ లో కోట్ల విలువ చేసే, ప్రభుత్వ భూములు బంగారు బాతు గా దొరికారు.నిజాంపేట్ బాచ్ పల్లి లో కాంగ్రెస్ నాయకులు సర్వే నెంబర్ 346334, 233 ,190 లో కోట్ల విలువ చేసే,భూములను నాయకులు కాండువా మార్చి భూబకాసురులు మారి, ఫ్లాటు చేసి,లక్షల్లో విక్రయిస్తూ,సోమ్మచేసుకుంటున్నారు.కాంగ్రేస్ ప్రభుత్వంలో నాయకులు భూములను కబ్జా చేసి,విక్రయించడం లో భరితేగించి పోయారు . గుడి బడి, చర్చ్,మసీదులో పేరుతో ప్రభుత్వం భూములను కబ్జా చేయడం పరిపాటై పోయింది.. ప్రతిపక్ష పార్టీల నాయకులు మండి పడుతున్నారు. అసలు బాచ్ పల్లిలో రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై అవుతున్నాలనీ సర్వత్రా వినిపిస్తున్నాయి.పట్ట పగలు ప్రభుత్వం భూములను కబ్జా చేస్తున్నా, అటు వైపు చూడక పోవడం సరైంది కాద్, ఫిర్యాదు వేస్తే, తప్ప స్పందించడం లేదనీ నాయకులు మండిపడుతున్నారు.జిల్లా అధికారులు బాచ్ పల్లి,ప్రగతినగర్, నిజాంపేట్ ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములపై నిఘా వేసి, కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది









## ఐస్ మేక్ రిఫ్రిజరేషన్ లిమిటెడ్ 25లో ఇయర్ ఆన్ ఇయర్ 34% ఆదాయ వృద్ధి నివేదన

**హైదరాబాద్ 11 ఫిబ్రవరి 2025 (నవభూమి ప్రతినిధి) :** భారతదేశంలో వినూత్న శీతలీకరణ పరిష్కారాల యొక్క ప్రదాత మరియు 50 కి పైగా రకాల శీతలీకరణ పరికరాల యొక్క ప్రముఖ తయారీదారు అయిన ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ (%చీూజు: ×జజుహీూఖజు%), డిసెంబర్ 31, 2024 (%ు3ఖీ%25) తో ముగిసిన మూడవ త్రైమాసికానికి దాని ఆడిట్ చేయని ఏకీకృత ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. బలమైన మార్కెట్ డిమాండ్ మరియు కార్యాచరణ సామర్థ్యాల కారణంగా కంపెనీ బలమైన ఆదాయ వృద్ధిని నివేదించింది. కార్యకలాపాల నుండి వచ్చే ఆదాయం 34% పెరిగి రూ. 110.56 కోట్లకు చేరుకుంది. 56% పెరిగి రూ. 06.89 కోట్లకు చేరుకుంది. పన్నుకు ముందు లాభం రూ. 3.59 కోట్ల వద్ద ఉంది, మరియు నికర లాభం 39% మెరుగుపడి రూ.1.81 కోట్ల కు చేరుకుంది. 2025 ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లో, కార్యకలాపాల నుండి ఏకీకృత ఆదాయం 25% పెరిగి రూ. 299.17 కోట్ల కు చేరుకుంది. నికర లాభం రూ. 11.24 కోట్ల వద్ద ఉంది, ఇది 5% స్వల్ప తగ్గుదలను ప్రతిబింబిస్తుంది. ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ యొక్క సిఎండి శ్రీ చంద్రకాంత్ పటేల్ మాట్లాడుతూ,లి"25లో మా బలమైన 34% వార్షిక ఆదాయ వృద్ధి అధిక-నాణ్యత శీతలీకరణ పరిష్కారాలను అందించడం మరియు మా మార్కెట్ కార్యకలాపాలను విస్తరించడం పట్ల మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. పెరుగుతున్న కార్యాచరణ వ్యయాల కారణంగా లాభదాయకతలో కొన్ని అడ్డంకులు ఎదుర్కొన్నప్పటికీ, స్థిరమైన పనితీరును పెంచడానికి మేము సామర్థ్య మెరుగుదలలు మరియు వ్యూహాత్మక వృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తూనే ఉన్నాము. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 500 కోట్ల ను మరియు 2027-28 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 1,000 కోట్ల మా ఆదాయ లక్ష్యాలను చేరుకోవడానికి మాకు సహాయపడుతుంది. ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ దాని ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను విస్తరించడం, కార్యాచరణ సామర్థ్యాలను పెంచడం మరియు శీతలీకరణ విభాగంలో దాని నాయకత్వ స్థానాన్ని బలోపేతం చేయడానికి కొత్త మార్కెట్ అవకాశాలను అన్వేషించడంపై దృష్టి సారించింది. దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో అధునాతన శీతలీకరణ మరియు కోల్డ్ చైన్ నిల్వ పరిష్కారాలకు పెరుగుతున్న డిమాండ్‌తో, ఈ అవకాశాలను ఉపయోగించుకోవడానికి ఐస్ మేక్ వ్యూహాత్మకంగా స్థానంలో ఉంది " అని అన్నారు.

## మూఢ నమ్మకాలను విడనాడాలి

**కొత్తగూడెం ఫిబ్రవరి 11 నవభూమి జిల్లా బ్యూరో:** జనవిజ్ఞాన వేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుజాతనగర్ మండలం వేపలగడ్డ గ్రామంలోని జ్యోతిరావు పూలే మైనారిటీ గురుకుల పాఠశాలలో డార్విన్ పరిణామ క్రమం ప్రచారంలో భాగంగా 150 మంది విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ప్రత్యేక ఆహ్వానితులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ మూఢనమ్మకాలు విడనాడి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కస్తూరి మాట్లాడుతూ రంగు రాళ్ళు, విభూది, చేతబడులతో కొందరు మోసగాళ్ళు ప్రజలను మూఢ నమ్మకాలకు గురిచేసి మోసం చేస్తున్నారని, అలాంటి మోసాలకు గురి కావద్దని వివరించారు. డార్విన్ ప్రతిపాదించిన జీవ పరిణామ క్రమంలో మానవులు, జంతువులు మార్పు చెందుటకు కొన్ని కోట్ల సంవత్సరాలు పట్టిందని పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు.

# బాడి లిఫ్టింగ్లో ప్రథమ బహుమతి పొందిన రమేష్‌కు అభినందనలు



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 11:(నవభూమి ప్రతినిధి)** ఎల్ బి స్టేడియం లో జరిగిన బాడీ లిఫ్టింగ్ కార్యక్రమంలో నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప కు చెందిన రమేష్ మొదటి బహుమతి పొందిన సందర్భంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. కె ఎస్ ఆర్ శాలువాద సత్కరించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుధాకర్, సుదర్శన్, దామోదర్తదితరులుపాల్గొన్నారు.బంజారా ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మూడవత్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో మహా భోగ్ బండార్ నిర్వహించబడును ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి గారినిలి ముఖ్యఅతిథిగా సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ వారు ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలో బంజారా పూజారి ఎస్పీ నాయక్ మహారాజ్, పాండు నాయక్, తుకారం నాయక్ తదితరులు పాల్గొన్నారు

# భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసరి నాగేష్ యాదవ్ తొలగింపు

### సంస్థ పేరుతో ఎటువంటి లావాదేవీలు సమావేశాలు నిర్వహించే అధికారం నుంచి శాశ్వతంగా తొలగింపు


దాసరి నాగేష్ యాదవ్

**హైదరాబాద్ 11 ఫిబ్రవరి (నవభూమి):** భారత యాదవ సమితికి రాష్ట్ర అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న దాసరి నాగేష్ యాదవ్ ను భారత యాదవ సమితి ( బి వై ఎస్) నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా ప్రస్తుతం చాలామందిలో ఉన్న జిల్లా కమిటీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు రాష్ట్ర కోర్ కమిటీ ఆమోదం తెలపడం జరిగింది. ఎవరైనా సంఘం పేరు వాడుకుంటే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు. త్వరలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధి రమేష్ యాదవ్ తెలియజేశారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొర్రాజు వెంకట్ యాదవ్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు సందేవేన మంజులవాణి యాదవ్, బైకాని శ్రవణ్ యాదవ్, సల్పలా వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఏన్కూరు మార్కెట్లో మిర్చి కొనుగోళ్లను పెంచాలి

### మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు

**ఏనుకూరు, నవభూమి, ఫిబ్రవరి 11:** ఏన్కూరు వ్యవసాయ మార్కెట్లో మిర్చి కొనుగోళ్ళను పెంచాలని మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు కోరారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ను ఆయన మంగళవారం సందర్శించారు. అనంతరం మార్కెట్లోని వ్యాపారస్తులతో మాట్లాడారు. గత రెండు రోజులుగా ఖమ్మం మార్కెట్ కు మిర్చి భారీగా పోటేత్తడంతో స్థానికంగా వ్యాపారస్తులు కొనుగోళ్లను ఎక్కువగా జరిగేలా చూడాలని మార్కెట్ కార్యదర్శి బజారుకు ఆదేశించారు. మార్కెట్లో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. రైతులు సౌకర్యాలు కావాలంటే తక్షణమే తగు చర్యలు తీసుకుంటామన్నారు. కొత్త టెక్నాలజీతో వే బ్రిడ్జి నిర్మా ణం, ప్రహరి గోడ, కాంపౌండ్ వాల్ సౌకర్యాలకు నిధులు మంజూరు చేస్తామన్నారు

# బర్డ్‌ఫ్లూపై అప్రమత్తమైన తెలంగాణ సర్కార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ సరిహద్దుల్లో 24 చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు, ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో మూడు చెక్‌పోస్టులు, ఏపీ నుంచి తెలంగాణకు వస్తున్న కోళ్ల వాహనాలను, వెనక్కి పంపుతున్న అధికారులు

# నిబంధనలు పాటించని ఆటో డ్రైవర్‌కు ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ సూచనలు



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 11:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ టు గౌడవెల్లి నడిపే ఆటో ఐ ఎన్ టియుసి వాళ్ళు మేడ్చల్ ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అలాగే సిఐ సార్ ఆటో నిబంధనలను పాటించాలని చెప్పడం జరిగింది

# కట్టమైసమ్మ తల్లి నుంచి దర్శించుకున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కుటుంబం





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 11: (నవభూమి ప్రతినిధి)** సూరారం శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ జాతర మూడవరోజు సందర్భంగా మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఈరోజు కుటుంబ సమేతంగా అమ్మవారి నిదర్శించు కోవడం జరిగింది వారికి స్వాగతం పలికిన మేడ్చల్ జిల్లా చైర్మన్ మన్నె రాజ్ కమిటీ సభ్యులు

# పాత పాల్వంచ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో

### ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి:** పాత పాల్వంచలోని శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 10వ తేదీ నుండి 13 వ తేదీ వరకు జరుగుతాయని, రెండవరోజు మంగళవారం దేవాలయం ప్రధాన పూజారి కందాల సింహాద్రి ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రవేశము, మండపారాధన, గరుడ వాహనము, ధ్వజారోహణము, గరుడ ముద్దా, అగ్ని ప్రతిష్ట, భోగానివేదన, మహిళలు పసుపు కొట్టుట వంటి పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, నిర్వాహకులు కిలారి సుజాత, కోండం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# టేకులపల్లిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ సభ్యత్వ నమోదు






**టేకులపల్లి ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర వ్యాపితంగా కొనసాగుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం టేకులపల్లి ప్రెస్ క్లబ్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. నమోదు కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనియన్ అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, నాయకులు దుద్దుకూరి రామారావు సభ్యత్వ నమోదు పుస్తకాలను టేకులపల్లి విలేకరులకు అందజేశారు. అనంతరం స్థానిక సీనియర్ విలేకరులు ధర్మపురి శ్రీనివాసాచారి, ఎండి పాషాల సభ్యత్వం నమోదు చేసి రసీదులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి విలేకరులు అర్వ పాపారావు, తౌడోజు సందీప్ కుమార్, చిర్రా సతీష్, కడుదుల రాము, వినోద్, సుధాకర్ పాల్గొన్నారు.

# పెద్దమ్మ గుడి దేవాలయంలో చండీ హోమం



**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో బుధవారం పౌర్ణమి రోజున నిర్వహించే చండీ హోమం జరిపించనున్నారు. ఈ చండీ హోమంలో జరిపించుకునే భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య అష్టైశ్వర్యములు అలుగుతాయని అన్నారు. ఆర్థిక బాధలు తొలగి సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని, వేదాలు చెబుతున్నాయని అన్నారు. చండీ హోమంలో పాల్గొనే భక్తులు ముందుగా కాని అదే రోజు గాని రూ2516 చెల్లించి టికెట్ పొందాలని, మీ గోత్రనామ ము లు నమోదు చేసుకోవాలని అన్నారు. చండీ హోమంలో పాల్గొన్న దంపతుల కు శేష వస్త్ర ప్రసాదములతో పాటు ఉచిత అన్న ప్రసాదం ఏర్పాటు చేయనైనది. ప్రత్యేకంగా పాల్గొనే అవకాశం లేని వారి పేర సంకల్పం చేసి హోమం నిర్వహించబడును. హోమంలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులు మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించాలన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 6303408458 ల వారిని సంప్రదించగలరని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు